నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శుక్రవారం 8 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 8, 2023

NALGONDA

పేజీలు : 8
PAGES


# ఉత్తమ్‌కు హోం.. వెంకట్‌రెడ్డికి మున్సిపల్

## ఉమ్మడి జిల్లాకు రెండు మంత్రి పదవులు

3లో..

సూర్యాపేట జిల్లా నుంచి ఒకరికి,
నల్లగొండ జిల్లా నుంచి మరొకరికి దక్కిన అవకాశం







హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కాంగ్రెస్ సర్కారులో ఉమ్మడి జిల్లాకు రెండు మంత్రి పదవులు దక్కాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి గెలిచిన నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డికి హోం శాఖ, నల్లగొండ నుంచి విజయం సాధించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మున్సిపల్ శాఖ కేటాయించారు. గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు వీరిద్దరూ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఉమ్మడి జిల్లా నుంచి తొలి మంత్రిగా సూర్యాపేట నుంచి గెలిచిన గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి అవకాశం రాగా ఆయన రెండు పర్యాయాలు మినిస్టర్‌గా పనిచేశారు.

– సూర్యాపేట, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ)

# తుది దశకు ధాన్యం కొనుగోళ్లు



## సూర్యాపేట జిల్లాలో 92శాతం పూర్తి

- ధాన్యం సేకరణ లక్ష్యం 2 లక్షల మెట్రిక్ టన్నులు
- ఇప్పటివరకు వచ్చింది 1.80 లక్షల మెట్రిక్ టన్నులు
- 70 శాతం మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి ధాన్యం డబ్బులు
- ఎన్నికల సమయంలోనూ ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టిన యంత్రాంగం
- వారంలో పూర్తి కానున్న ప్రక్రియ

5లో..



అర్వపల్లి మండలం బొల్లంపల్లిలో ధాన్యం లోడ్

వానకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లు తుది దశకు చేరాయి. సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 92 శాతం పూర్తయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నెల రోజులుగా అధికార యంత్రాంగం బిజీగా ఉన్నప్పటికీ ఆటంకం లేకుండా కొనుగోళ్లు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 4.50 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఈ సారి బహిరంగ మార్కెట్‌లో ధాన్యానికి మద్దతుకు మించి ధర ఉండడంతో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యం పెట్టుకున్నారు. ప్రస్తుతం 1.80 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు పూర్తయ్యాయి. మరో 20 వేల మెట్రిక్ టన్నులను వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకు రైతులకు ధాన్యం డబ్బులు రూ.400 కోట్లకు గానూ రూ.290 కోట్లు బ్యాంక్ ఖాతాల్లో జమయ్యాయి. ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తికాగానే మిగతా డబ్బులు కూడా ఎప్పటికప్పుడు పడనున్నాయి.

– సూర్యాపేట, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ)

# చలి గాలికి జర భద్రం

## తుఫాన్‌తో ఒక్కసారిగా మారిన వాతావరణం



అసలే శీతాకాలం.. ఆపై తుఫాను ప్రభావం. రోజంతా అత్యంత చల్లని వాతావరణం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీల మేర తక్కువగా నమోదవుతున్నాయి. పగటి సమయాల్లోనూ చలి తీవ్రత ఉంటున్నది. దాంతో జనం తప్పనిసరి అయితే తప్ప బయటకు రావడం లేదు. వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. దగ్గు, జలుబు, ఆస్తమా, న్యుమోనియా, చర్మ సంబంధ వ్యాధులు ఇబ్బంది పెడుతాయని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.

– నీలగిరి, డిసెంబర్ 7

- రోజురోజుకూ పడిపోతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు
- పగటి ఉష్ణోగ్రతలు 16 డిగ్రీలుగా నమోదు
- అప్రమత్తంగా లేకుంటే వ్యాధులు ప్రబలే అవకాశం
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

మధ్య పేజీల్లో..

# నేటి నుంచి అర్వపల్లి ఉర్సు

- రెండు రోజులు జరుగనున్న హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా ఉత్సవాలు
- తొలిరోజు గంధం ఊరేగింపు.. రాత్రి ఖవ్వాలి
- ఉమ్మడి జిల్లాతోపాటు రాష్ట్ర నలుమూలల నుంచి రానున్న భక్తులు

8లో..

